batukammanews.com
TEL/2019/78873

బతుకమ్మ

26 నవంబర్ 2026
గురువారం

తాజా వార్తల సద్దిమూట

ట్రిపుల్ ఐటీలోవిద్యార్థి ఆత్మహత్య పై
సమగ్ర విచారణ జరపాలి

పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్

2 లో

హెచ్‌ఎండీఏ కార్యాలయం వద్ద ఉద్రిక్తత

ట్రక్ పార్క్ భూమిని అమ్మొద్దని విపక్ష నాయకుల డిమాండ్

తోపులాటతో గందరగోళం.. పలువురి అరెస్టు

విపక్ష నేతల అరెస్టులను ఖండిస్తున్నాం: కేటీఆర్

కాంగ్రెస్ అధిష్ఠానం జోక్యం చేసుకోవాలి: హరీశ్



మూసాపేట ట్రక్ పార్క్ భూమిని అమ్మొద్దంటూ విపక్ష నేతలు చేపట్టిన హెచ్‌ఎండీఏ కార్యాలయ ముట్టడి ఉద్రిక్తతకు దారి తీసింది. బీఆర్ఎస్, సీపీఎం, సీపీఐ, న్యూడెమోక్రసీ నేతలతోపాటు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ల ప్రతినిధులు బుధవారం అమీర్‌పేటలోని హెచ్‌ఎండీఏ కార్యాలయాన్ని ముట్టడించేందుకు భారీగా తరలివచ్చారు. ట్రక్ పార్క్ భూములు అమ్మొద్దంటూ నినాదాలు చేశారు. నాయకులు, కార్యకర్తలను బారికేడ్ల వద్దే పోలీసులు అడ్డుకోగా.. అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. ఒక సందర్భంలో అక్కడ తోపులాట చోటు చేసుకోవడం.. గందరగోళానికి దారి తీసింది. ముట్టడికి యత్నించిన వారిని పోలీసులు అదుపులోకి తీసుకొని సమీప పోలీసుస్టేషన్లకు తరలించారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, పలువురు వామపక్ష నేతలను మధురానగర్ పోలీసు స్టేషన్‌కు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తదితరులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి తరలించారు.అనంతరం పోలీసుస్టేషన్‌లో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ ట్రక్ పార్క్‌కు సంబంధించిన 3.15 ఎకరాల భూమిని 1980-81లో నాటి ప్రభుత్వం సేకరించిందని గుర్తు చేశారు. ఆ భూమిని ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించాలే తప్ప.. అమ్మకానికి పెట్టాలనుకోవడం సరికాదన్నారు. ట్రక్ పార్క్ భూముల అమ్మకాలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. తమ గొంతులు నొక్కినా.. ప్రజాక్షేత్రంలో పోరాటాలు కొనసాగిస్తామని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో ప్రజలే కాంగట?స్రకు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. భూముల వేలాన్ని వ్యతిరేకిస్తూ నిరసన తెలిపిన విపక్ష నేతలను అరెస్టు చేయడం కాంగ్రెస్ నిరంకుశ వైఖరికి నిదర్శనమని, ఈ చర్యను ఖండిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు.

– వెబ్ డెస్క్, బతుకమ్మ

2

ఘనంగా
శ్రీ చక్రతీర్థం



2 లో

భీమ్‌గల్ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన నింబాచల శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం సాయం కాలం శ్రీ చక్రతీర్థం కార్యక్ర మాన్ని అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయంలో శేష హోమం, భాగవత ఫలశ్రు తి, పూర్ణాహుతి తదితర వైదిక కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి నామస్మరణ, మంగళవాయి ద్యాలు, మేళతా ళాల నడుమ ఆధ్యాత్మిక వాతావరణంలో కళ్యాణ మండపం నుంచి స్వామివారి ఉత్సవ విగ్రహాలతో పాటు శ్రీ చక్రస్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి మంగళవా యిద్యాల మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఆలయ మాడ వీధుల గుండా ఊరేగింపు నిర్వహించి పుష్కరిణి వద్దనున్న కోనేటి మండపానికి తీసుకువచ్చారు . అక్కడ స్వామివారి ఉత్సవ విగ్రహాలను, ఎదురుగా శ్రీ చక్రస్వామివారిని కొలువుదీర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

– భీమ్‌గల్, బతుకమ్మ



ఇంటర్ విద్యపై
సీఎం ఏకపక్ష నిర్ణయాలు..!

తెలంగాణ రక్షణ చీఫ్ కల్వకుంట్ల కవిత



2 లో

ఇంటర్ విద్య రద్దు పై రేవంత్ నేషనల్ పాలసీ అనిమాట్లాడుతున్నారు. సెకండరీ విద్యా విధానం పేరిట ప్రభుత్వ విద్యా ను నిర్వీర్యంచేస్తున్నారు. ఎంసెట్ కూడా రద్దు చేస్తానని ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారు. ప్రత్యామ్నాయం చూపకుండా విద్యా వ్యవస్థను నాశనం చేసే పని పెట్టుకున్నారు. కార్పొరేట్ యాజమాన్యాలతో కుమ్మక్కై ఓక్కో విద్యార్థి నుంచి సరాసరి రూ.8 లక్షలువసూలు చేసే కార్యక్రమం కు రూపకల్పన చేశారు.

– నిజామాబాద్,బతుకమ్మ

సాలూర జెడ్పీ హైస్కూల్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

4 లో

సాలూర మండలకేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారంఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణ, తరగతి గదులను పరిశీలించారు. ఎఫ్.ఆర్.ఎస్ విధానంలోవి ద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు ప్రక్రియను తనిఖీ చేశారు.

– బోధన్ , బతుకమ్మ:



ఇంటర్ విద్యపై సీఎం ఏకపక్ష నిర్ణయాలు..!

మధ్య ఆసియా దేశాలకు వెళ్ళి బ్లూ కాలర్జాబ్స్ చేసుకోవచ్చు అని చెబుతున్నారు. డ్రాప్ ఔట్ అని కారణాలుచెబుతున్నారు, ఇది పెద్ద తప్పు. సరైన సౌకర్యాలు లేక కొద్ది మంది మాత్రమే డ్రాప్ఔట్స్ అవుతున్నారు. రాష్ట్రంలో 70 మండలాల్లో జూనియర్ కళాశాల లు లేవు. ఇంటర్ బోర్డు తొలగిస్తే 9వ తరగతి లోనే లోపే డ్రాప్అవుతారు అని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు...బుధవారం మీడియాతో నిజామాబాద్ లో తన నివాసంలో కల్వకుంట్ల కవితమాట్లాడుతూ....

కరువు మండలాల గుర్తింపు ఎంపిక సరిగా లేదు....

రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావం పై రాష్ట్ర సర్కార్ ముందుగా స్పందించలేదు.నిజామాబాద్ జిల్లాలో 17 మండలాలు కామారెడ్డిలో 4 మండలాలు ఎంపిక చేయడందారుణం. కరువు మండలాల ఎంపికలో తాగు నీరు ప్రాతిపాదికన తీసుకుంటే బాగుండేది. ప్రతి సీజన్ లో చేపల పెంపకంవిషయంలో ఈ సారి నీరు విడుదల పై స్పష్టత లేక మత్స్యకారులకు కష్టాలు తప్పడం లేదు.కర్ణాటక,మహారాష్ట్ర ముందు కరువు గురించి స్పందించి చర్యలు తీసుకుని కేంద్రానికి నివేదికసమర్పించారు. అందుకే కరువును ఎదుర్కునేందుకు ఉపాధి పనులు పెంచాలి. కరువు నిధుల కోసం కేంద్రందబ్బుల కోసం ఎంపీ అర్వింద్ వాదించి నిధులు తీసుకు రావాలి. ఉపాధి హామీ కూలి రూ.350 పెంచడంతో పాటుపని దినాలు 200 రోజులకు పెంచాలి. గతంలోకరువు చాయలు ఉన్నప్పుడు నరేగా నిధులు పెంచి ఉపాధి కల్పించిన విషయం మరువ రాదు అనికవిత గుర్తు చేశారు..

ఆరుతడి పంటల విషయంలో ప్రభుత్వానికి స్పష్టత లేదు...

రాష్ట్రంలో కరువు పై ప్రభుత్వం క్లారిటీ లేదు.కరువు మండలాల పూర్తి స్థాయిలో రివ్యూ ఇప్పటివరకు చేయలేదు. బియ్యం ధరలు అమాంతం పెరుగుతున్నాయి.అవి అదుపులో లేక సామాన్యులకుకష్టం అవుతుంది. ప్రస్తుతం ప్రభుత్వం వరి పంటలకు నీరు ఇవ్వలేం అని అంటున్నారు కానీచివరకు తాగు నీరు మాత్రమే ఇస్తామని అంటున్నారు. కాని ఆరుతడి పంటల కు నీటి విడుదలపైసర్కార్ కే స్పష్టత లేదు. జిల్లాలో ఇప్పటికే ధాన్యం కొనుగోలు కేంద్రాలనుతెరువాలేదు. మొన్నటి వరకు రూ.3500 వరకు ఉన్న క్వింటాళ్ ధాన్యం ధర 2800 దాటడం లేదు.జిల్లాలో మిల్లర్లు ధాన్యం ధరలు రూ.3000 దాటవద్దు అని మిల్లర్లు కొరుకుంటున్నారు అనికవిత అన్నారు.

పాంచజన్య సంకల్పం ప్రజల్లోకి తీసుకెళ్తా.....



పార్టీ పెట్టడం పాన్ డబ్బా పెట్టినట్లు కాదనేవిషయం నాకు తెలుసు. పార్టీని పటిష్టం కోసం అన్ని నియోజకవర్గ ఇంచార్జీ లు, కమిటీ లు ఏర్పాటు చేస్తాం. కొత్త నాయకత్వం ప్రోత్సాహ ఇస్తున్నాం. జిల్లాలో మరో ముగ్గురు మహిళ లీడర్ లు కావాలి. పార్టీలో చేరికల పైవివరిని ఒత్తిడి చేసేది లేదు.అన్నిటికి తట్టుకుని నిలబడే పార్టీ పెట్టాను. ఎక్కడి నుంచి పోటీ చేయాలి అనేది ఆలోచన చేయాలి. పోటీవిషయం అనేది ఆషామాషీ కాదు. తప్పుకుండా పోటీ మాత్రం చేస్తాను. పాంచజన్యం పేరిట తీసుకువచ్చినపథకాలు అమలు చేయడం లక్ష్యం. ఉచిత విద్య, వైద్యం, పేదలకు నీడ కల్పించాలనే లక్ష్యంను చెరుతామనికవితా పేర్కొన్నారు.

రాజకీయాల్లో ఎప్పుడు ఏదైనా సాధ్యం....

రాజకీయాల్లో ఎప్పుడైనా ఏదైనా సాధ్యం. ... 30 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ దేశంలో జీర్ణావస్థ కు చేరింది. కమ్యునిస్టులుకనిపిస్తా లేరు.ఎక్కడో కానరాని బీజేపీ ఈరోజు దేశంలో విస్తరించింది. రాష్ట్రంలో కాంగ్రెస్కు ఓటేసిన పాపానికి ప్రజలకు కష్టాలు తప్పడం లేదు. నన్ను పార్టీనుంచి సస్పెండ్ తర్వాత ఎమోషనల్ అయిన తర్వాత పార్టీ పెట్టాను. చాలెంజ్ చేసే గుండెధైర్యం ఉంది కాబట్టి పెద్ద పార్టీలతోనే పోటీ పడుతున్నాం.జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయాలు నిర్మాణం చేస్తున్నాం. సిద్ధిపేటలోమొదలు పెట్టాం, బోధన్ లో అనువైన స్థలం కోసం వెతుకుతున్నాం. రాష్ట్రంలో ఎంపీటీసీజడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు భయపడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి ప్రజా సమస్యలపై పోరు చేస్తుందని అందుకే ప్రజల్లో రోల్ మోడల్ గా నిలుస్తామని కవిత తెలిపారు...

నీలకంఠేశ్వరఆలయంలో టీఆర్ఎస్‌చీఫ్ కవిత ప్రత్యేక పూజలు





నిజామాబాద్ సిటీ, బతుకమ్మ:నిజామాబాద్నగరంలోని కంఠేశ్వర్ లో గల శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో తెలంగాణ రక్షణ సేనఅధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకొని అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. గురువారం తెల్లవారుజామున(కార్తీకపౌర్ణమి మరుసటి రోజు) నీలకంఠేశ్వర స్వామి వారికి అభిషేకం చేయడం మా కుటుంబ ఆనవాయితీఅని కవిత తెలిపారు.నీలకంఠేశ్వర స్వామి వారి ఆలయంలో పూజారులు కవితకు స్వాగతం పలికి, శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోమరిన్ని అభివృద్ధి పనులుచేయాల్సి ఉందని అర్చకులు టీఆర్ఎస్ చీఫ్ కవితకు వివరించారు. నిజామాబాద్ బిడ్డగా ఆలయ అభివృద్ధికి పూర్తిసహకారం అందిస్తాం అని కవిత హామీ ఇచ్చారు. ఆలయ పరిసరాలను శుభ్రంగా ఉంచడాన్ని తమరెస్పాన్సిబులిటీ గా తీసుకున్న యువతకు



ధన్యవాదాలు తెలిపారు. కవిత తో పాటు టిఆర్ఎస్నాయకులు ఉన్నారు.

హెచ్ఎండీఏ కార్యాలయం వద్ద ఉద్రిక్తత

ప్రజా సమస్యలపై గొంతెత్తిన నేతలను పోలీసులతో అణచివేయాలని చూడటం సిగ్గుచేటని 'ఎక్స్' వేదికగా విమర్శించారు. ట్రక్ పార్క్ భూములు వేలాది మంది లారీ డ్రైవర్లు, రవాణా కార్మికులు, చిరు వ్యాపారుల జీవనోపాధితో ముడిపడి ఉన్న ప్రజా ఆస్తి అని, ఆ భూములను వేలం వేయొద్దని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలను విక్రయించొద్దని ఢిల్లీలో రాహుల్‌గాంధీ నీతులు చెప్తుంటే, రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి భూములు వేలం వేస్తుండడం సిగ్గుచేటని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. ట్రక్ పార్క్ వేలాదిమంది జీవితాలు, జీవనోపాధితో ముడిపడిన అంశమని, ప్రజల జీవితాలతో చెలగాటమాడొద్దని ఎక్స్ వేదికగా ప్రభుత్వానికి హితవు చెప్పారు. ఈ విషయంలో కాంగ్రెస్ హైకమాండ్ తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు.

ట్రిపుల్ ఐటీలోవిద్యార్థి ఆత్మహత్య పై

సమగ్ర విచారణ జరపాలి

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ:బాసరఆర్జీయూకేటీ (త్రిబుల్ ఐటీ)లో ఇంజనీరింగ్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థిసంపత్ గత రెండు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్న, విద్యార్థి మరణానికి గల వాస్తవ కారణాలువెలికితీసేందుకు ప్రభుత్వం తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలని పీడీఎస్‌యూనిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ ఘటన విద్యా వ్యవస్థలో విద్యార్థులు ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడికి, ప్రభుత్వనిర్లక్ష్యానికి అద్దం పడుతోందని అన్నారు. విద్యార్థిఆత్మహత్యకు గల కారణాలు తెలుసుకోకుండా వివిధ రకాల కథనాలు ప్రచారం చేయడం సరైందికాదని, ఏటా పదుల సంఖ్యలో విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటున్నారని, విద్యార్థులపైచదువుల ఒత్తిడి, మానసిక ఆందోళనలు, భవిష్యత్తుపై భయాలు పెరుగుతున్నప్పటికీ వాటినిపరిష్కరించేందుకు విద్యాసంస్థల్లో సరైన కౌన్సిలింగ్ వ్యవస్థ లేకపోవడం విచారకరమనిఅన్నారు,విద్యార్థులకు ధైర్యం చెప్పాల్సిన యాజమాన్యాలు, అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే ఇలాంటివిషాదకర ఘటనలు పునరావృతమయ్యే ప్రమాదం ఉందనీ. ప్రతి విద్యాసంస్థలో నిపుణులైనకౌన్సిలర్లను నియమించి, విద్యార్థులకు నిరంతరం మానసిక ఆరోగ్య సహాయంఅందించాలి. విద్యార్థుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటుచేయాలని కోరారు. విద్యార్థి సంపత్ ఆత్మహత్యపై నిష్పక్షపాతంగాసమగ్ర విచారణ జరిపాలని,ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.మృతుడికుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి అని డిమాండ్ చేశారు.

ఘనంగా శ్రీ చక్రతీర్థం

కార్యక్రమంలో భాగంగా పాలు, తేనె, గంధం, పసుపు, నెయ్యి తదితర పవిత్ర ద్రవ్యాలతో స్వామివారి విగ్రహాలకు అభిషేకం చేశారు. అనంతరం విశేషంగా పుష్పాలంకరణ చేసి హారతినిచ్చారు . భక్తులు గోవింద నామస్మరణ చేస్తూ స్వామివారిని దర్శించుకున్నారు.హిందూ సంప్రదాయంలో అత్యంత ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉన్న చక్రతీర్థ కార్యక్రమంలో భాగంగా శ్రీ మహావిష్ణువు చేతిలోని సుదర్శన చక్రానికి ప్రతీకగా భావించే చక్రస్వామివారి ఆరాధనతో లోకక్షేమం, సకల జనుల శాంతి, సౌభాగ్యం కలగాలని భక్తులు ప్రార్థించారు . పుష్కరిణి సన్నిధిలో జరిగే ఈ పవిత్ర క్రతువు బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.నింబాచల క్షేత్రం గోవింద నామస్మరణతో మార్మోగగా, చక్రతీర్థ కార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివ చ్చారు. స్వామివారి దివ్యదర్శనం, తీర్థప్రసాదాలతో భక్తులు ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు.





గుమ్మిర్యాల్‌లో ఇందిరమ్మ బీమా పథకం ప్రారంభం

సర్పంచ్ జమున సంజీవ్ యాదవ్

ఏర్గట్ల బతుకమ్మ: మండలం గుమ్మిర్యాల్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని గ్రామపంచాయతీ ఆవరణలో బుధవారం రోజున గ్రామ సర్పంచ్ దేశ బోయిన జమున సంజీవ్ యాదవ్,చేతుల మీదుగా ప్రారంభించారు. ఇట్టి సందర్భంలో సర్పంచ్ జమున సంజీవ్ యాదవ్, మాట్లాడుతూ ఈ పథకం గ్రామంలో రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్క కుటుంబ సభ్యునికి వర్తిస్తుందని అన్నారు.ఈ పథకం18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వరకు ఉన్న లబ్ధిదారునికీ వర్తిస్తుందని, ఇట్టి పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జైడి కిషోర్, పంచాయితీ కార్యదర్శి రామకృష్ణ,కరోబార్ మారుతి,గ్రామపంచాయతీ



వార్డు సభ్యులు మహేష్, అన్నారెడ్డి,శ్రీనివాస్,రాధిక, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాటిపల్లి రఘుపతి రెడ్డి,సోమ రాకేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేసేందుకు దిగి ముగ్గురు కార్మికులు మృతి

బాచుపల్లిలో తీవ్ర విషాదం

హైదరబాద్, బతుకమ్మ:హైదరాబాద్‌లో తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. బాచుపల్లిలోని ఓ గేటెడ్ కమ్యూనిటీలో సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేస్తుండగా ముగ్గురు కార్మికులు ప్రాణాలు కోల్పోవడం సంచలనంగా మారింది. సెప్టింగ్ ట్యాంకులోకి దిగిన కార్మికులు ఊపిరాడక మృతి చెందినట్లు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు.. బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని దినేశ్ హారిక అపార్ట్‌మెంట్‌లో డ్రైనేజీ సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేసేందుకు హెచ్‌ఆర్ ఇన్వెస్టిన్ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్ కంపెనీకి చెందిన కార్మికులు వచ్చారు. ఈ క్రమంలో ట్యాంకులోకి దిగిన ముగ్గురు కార్మికులు ప్రమాదానికి గురయ్యారు. తొలుత ఒక కార్మికుడు ట్యాంకులోకి దిగగా.. అతడికి ఊపిరాడక ఇబ్బంది ఏర్పడినట్లు తెలుస్తోంది. అతడిని రక్షించేందుకు మరో ఇద్దరు కార్మికులు ట్యాంకులోకి దిగడంతో వారు ముగ్గురూ ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం.మృతులను సుమన్ (24), సురేష్ (25), పవన్ (25)గా పోలీసులు గుర్తించారు. సెప్టిక్ ట్యాంకులో పేరుకుపోయిన విషవాయువుల కారణంగా ఊపిరాడక వారు మృతి చెందినట్లు ప్రాథమికంగా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రమాదానికి గల పూర్తి కారణాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడికావాల్సి ఉంది. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న బాచుపల్లి పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టి మృతదేహాలను



బయటకు తీసేందుకు చర్యలు చేపట్టారు.అనంతరం పోస్టుమార్టం కోసం ఆ ముగ్గురు మృతదేహాలను గాంధీ ఆస్పత్రికి తరలించిన పోలీసులు.. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అబానీ రాయ్‌జీవితం ఆర్ఎస్పి కార్యకర్తలకు ఆదర్శం

పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కటారి రాములు

ఇందూర్, బతుకమ్మ: రివల్యూషనరీసోషలిస్ట్ పార్టీ (ఆర్ఎస్పీ) జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభసభ్యుడిగా సేవలందించిన కామ్రేడ్ అబానీ రాయ్ 5వ వర్ధంతిని ఆర్ఎస్పీపార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం అబానీ రాయ్ వర్ధంతి వేడుకలు జిల్లాకేంద్రంలోని నాందేవాడలో గల ఆర్ ఎస్ పిపార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగాఆర్ఎస్పీ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ కటారి రాములు మాట్లాడుతూ, కామ్రేడ్ అబానీ రాయ్ పార్టీ నిర్మాణం, కార్మిక ఉద్యమాల బలోపేతం,ప్రజాస్వామ్య హక్కులపరిరక్షణ కోసం తన జీవితమంతా అంకితం చేసిన మహోన్నత



నాయకుడు కొనియాడారు. వ్యక్తిగతజీవితాన్ని పక్కనపెట్టి వివాహం చేసుకోకుండా పార్టీ, ప్రజా ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసినఆదర్శ విప్లవ నాయకుల్లో ఆయన ఒకరని పేర్కొన్నారు. అబానీ రాయ్ 1959లో ఆర్ఎస్పీలో చేరి యునైటెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గా కార్మికుల హక్కుల కోసం విశేషంగా పోరాడారని, అనంతరం పార్టీ కేంద్ర సెక్రటేరియట్ సభ్యుడిగా, జాతీయ ప్రధానకార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. 1998 నుంచి 2011 వరకు పశ్చిమ బెంగాల్ రాష్ట్రం నుంచి వరుసగా మూడు పర్యాయాలురాజ్యసభ సభ్యుడిగా సేవలందిస్తూ దేశ రాజకీయాల్లో వామపక్ష ఉద్యమ గొంతుకగానిలిచారని అన్నారు. 2001లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణరాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జానకి రాములుతో కలిసి రాష్ట్రంలో పార్టీ నిర్మాణానికివిశేష కృషి చేసి, పార్టీ విస్తరణకు కీలక పాత్ర పోషించారని కటారి రాములు గుర్తు చేశారు. ఆయనచూపిన మార్గంలో పార్టీ కార్యకర్తలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరంపోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ వైఎఫ్ జిల్లా కన్వీనర్ పిట్ల నరేష్, నాయకులు గోపాల్ సింగ్ ఠాకూర్, చరణ్, ఇపాన్, తదితరులుపాల్గొన్నారు

విప్లవోద్యమ చరిత్రలో అరుణోదయ నాగన్నకు ప్రత్యేక స్థానం

ప్రజా పోరాటాలకు గొంతుక నాగన్నజీవిత సహచరి లక్ష్మి

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ:అరుణోదయ నాగన్న జీవిత సహచరి కామ్రేడ్ లక్ష్మక్క తో మాటా - మంతి "కార్యక్రమాన్ని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య నిజామాబాద్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోసాయినగర్ ఆకుల హనుమంతు భవన్ లో రాత్రి నిర్వహించటంజరిగింది..ఈ కార్యక్రమానికి అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య నాయకులు సూరి బాబు అధ్యక్షతవహించారు. ఈ సందర్భంగా లక్ష్మక్క మాట్లాడుతూ విప్లవోద్యమ చరిత్రలో అరుణోదయ నాగన్న పేరు ఒక వ్యక్తి గా మాత్రమే కాదు.. ప్రజా పోరాటాలకు గొంతుకగా, విప్లవ సాంస్కృతిక చైతన్యానికి ప్రతీక గా చిరస్థాయిగా నిలిచిపోతుందని. ఆయనపాడిన పాటలు సమాజంలోని దోపిడీ, అణచివేత, అసమాన తలపై ఎక్కుపెట్టిన ప్రశ్నలు. ప్రజల కష్టాలను, రైతాంగం, కార్మికులు, పేద, అణగారినవర్గాల ఆకాంక్షలను తన గళం ద్వారా ప్రజల్లోకి తీసుకు వెళ్లారని,నక్సల్బరీఉద్యమం నుంచి శ్రీకాకుళం, గోదావరి లోయ పోరాటాల వరకు సాగిన విప్లవోద్యమ(ప్రయాణంలో పాటకు ఉన్న శక్తిని ప్రజలకు పరిచయం చేయడంలో అరుణోదయ నాగన్న పాత్రవిశిష్టమైనదని అన్నారు. ఆయన పాటల్లో పోరాట పిలుపు ఉందనీ. అన్యాయంపై ఆగ్రహం ఉందనీ..దోపిడీ వ్యవస్థ పై తిరుగుబాటు ఉందనీ.. సమానత్వ సమాజ నిర్మాణం పై ఆకాంక్ష ఆయన గళం ప్రజలను ఆలోచింపజేసిందనీ, ప్రశ్నించేలాచేసిం దనీ, ప్రజా సమస్యలపై చైతన్యవంతులను చేసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య,డి విజన్నార్యదర్శి పరుచూరి శ్రీధర్,నగర కార్యదర్శి నీలం సాయిబాబా, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు సూర్య శివాజీ,తే.యుఅసిస్టెంట్



ప్రొఫెసర్ పి.సరిత, అరుణోదయ జిల్లా నాయకులు సాయి రెడ్డి, ఐఎఫ్టీయూనగర కార్యదర్శి శివకుమార్,పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపురాజేశ్వర్, సహాయ కార్యదర్శి ప్రిన్స్, పి వో డబ్ల్యూ జిల్లా అధ్యక్షులు ఆకుల అరుణ, కార్యదర్శిభారతి,హెచ్ఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రమేష్, పి వోడబ్ల్యూ లక్ష్మి, సురేఖ, ప్రజా నాట్య మండలి సిర్సా లింగం ,పి వై ఎల్ జిల్లా సహాయ కార్యదర్శి సాయినాథ్ తదితరులుపాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

అలూర్, బతుకమ్మ:తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్నిఆలూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేగాం ప్రమోద్ ప్రారంభించారు. ఆలూర్మండలం లో మాచర్ల గ్రామంలో బుధవారం జరిగినకార్యక్రమంలో దేగాం ప్రమోద్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికిఆర్థిక భరోసా కల్పించాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఈ పథకంద్వారా అర్హులైన



కుటుంబాలకు రూ.5లక్షల జీవిత బీమా రక్షణ లభిస్తుందని, కుటుంబ పెద్దనుకోల్పోయిన సమయంలో ఆర్థికంగా అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సంక్షేమ పాలన అందిస్తోందని, అర్హులైన ప్రతికుటుంబం ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీసీసీ జిల్లాప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీపీ పస్క నర్సయ్య, ఏఎంసి డైరెక్టర్కాలూరి చిన్నా, ఉషన్నా, మాజీ ఎంపీటీసీ మంతెన సంజీవ్, సీనియర్ నాయకులు జితేందర్ రెడ్డి, గ్రామకార్యదర్శి పస్క రాములు, కోర్వ రమేష్, పెంటన్న, సమీర్, రాజేశ్వర్, సామెల్ తదితర గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులుపాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ సమీక్షా సమావేశం

సంస్థాగత బలోపేతం, పార్టీ కార్యక్రమాలపై చర్చ

భీమ్‌గల్ టౌన్, నవంబర్ 25 (ఆంధ్రప్రభ): బాల్కొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు సేపూర్ చరణ్ గౌడ్ అధ్వర్యంలో బుధవారం మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రజానీలయంలో యువజన కాంగ్రెస్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, అసెంబ్లీ కమిటీ సభ్యులు హాజరయ్యారు.ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ సంస్థాగత బలోపేతం, పార్టీ కార్యక్రమాల నిర్వహణ, యువతను పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలోకి ఆకర్షించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి అంశాలపై చర్చించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో యువజన కాంగ్రెస్ మరింత చురుగ్గా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.సమావేశంలో అన్ని మండలాల అధ్యక్షులు, అసెంబ్లీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పదో తరగతి టాపర్సుల తరుణికి రూ.10 వేల నగదు ప్రోత్సాహకం



అలూర్, బతుకమ్మ:ఆలూరు మండలంకల్లడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పసుల తరుణి పదో తరగతిఫలితాలలో మండల స్థాయిలో టాపర్‌గా నిలిచి గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చింది. విద్యార్థిని ప్రతిభను గుర్తించిన శ్రీరామ్లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ తరఫున రూ.10 వేల నగదు ప్రోత్సాహక బహుమతి అందజేశారు.ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ గంగోల్ల సుస్మిత ప్రణయ్ తేజ్, ఆలూర్ మండల విద్యాధికారి (ఎంఇఓ) నరేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని పసుల తరుణిని అభినందించారు. చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడంవల్ల ఇతర విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి, పోటీతత్వం పెరుగుతాయని వారు పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ముందుకు రావడం అభినందనీయం అని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలూర్ మండల నరేందర్, కల్లడి గ్రామ సర్పంచ్ గంగోల్ల సుస్మిత ప్రణయ్ తేజ్, పాఠశాల హెచ్ఎం నాగరాజు,శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఎం నగేష్, ఏ ఎం హరికృష్ణ, డి ఓ మోహన్, ఉద్యోగి సుధాకర్, ఏ ఓ కొండ్ర శివకృష్ణ, సాయన్న, సాయిలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో పట్టపగలే భారీ చోరీ

ఇంటి తాళాలుపగులగొట్టి 20 తులాల బంగారు నగలు దొంగతనం




నిజామాబాద్ క్రైం, బతుకమ్మ: నిజామాబాద్ నగరంలో పట్టపగలే దొంగలు రెచ్చిపోయారు.తాళం వేసిన ఇంట్లో భారీ చోరీ చేసిన సంఘటన బుధవారం నగరంలో ఐదవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాయి నగర్ 3 లో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.ప్రసాద్ అనే వ్యక్తి కుటుంబ సమేతంగా సాయినగర్ లో నివసిస్తున్నారు. ప్రసాద్ ఓప్రైవేట్ హోటల్ మేనేజర్ కాగా అతని భార్య ప్రభుత్వ ఉపాధ్యాయులు. బుధవారం ఇరువురుఇంటికి తాళం వేసి విధులకు వేళ్లగా మధ్యాహ్నం వేళ గుర్తు తెలియని అగంతకులుఇంటి తాళాలు పగులగొట్టి , బీరువా బద్దలు కొట్టి చోరీ చేశారు. బీరువాలోని 20 తులాలబంగారు నగలు అపహరించారు. మధ్యాహ్నం ఇంటికి వచ్చిన ప్రసాద్ చోరీ జరిగినట్లుగుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. దాదాపు 25 లక్షల విలువైన బంగారం చోరీకి గురికావడం కలకలం రేపింది. స్థానికంగా విదిలో సిసి కేమారాలు ఉన్నప్పటికి పగలు దొంగతనం జరుగడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని ఆర్డీఓకు

టీఆర్పీ నాయకుల వినతి


బాన్సువాడ బతుకమ్మ : బాన్సువాడ నియోజకవర్గంలో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని కోరుతూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) నాయకులు రైతులతో కలిసి ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు.నెల రోజులుగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పలు పేరుకుపోయాయని, అకాల వర్షాలకు ధాన్యం తడిసి మొలకెత్తడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని టీఆర్పీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్ ఖాసిం తెలిపారు. కొనుగోళ్లలో జాప్యం కారణంగా దళారులు తక్కువ ధరలకు ధాన్యం కొనుగోలు చేస్తూ రైతులను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్‌ను తక్షణమే చెల్లించాలని వినతిపత్రంలో కోరారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.రైతుల సమస్యలు పరిష్కరించే వరకు టీఆర్పీ పార్టీ రైతుల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని షేక్ ఖాసిం స్పష్టం చేశారు.



గుండె పోటుతో బీఆర్ఎస్ కార్యకర్త మంటిక శంకర్ మృతి.

అంత్యక్రియల్లో పాల్గొన్న బాజిరెడ్డి గోవర్ధన్.

కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సాయం.



బాన్సువాడ బతుకమ్మ: బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త మంటిక శంకర్ గుండెపోటుతో మృతి చెందారు.ఆయన అంత్యక్రియల్లో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పాల్గొని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా శంకర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయంగా 25 వేల నగదును అందజేశారు. భవిష్యత్తులోనూ బీఆర్ఎస్ పార్టీ శంకర్ కుటుంబానికి అండగా ఉంటుందని బాజిరెడ్డి గోవర్ధన్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు జుబేర్, రమేష్ యాదవ్, చాకలి సాయిలు, ఫెరోజ్ ఖాన్, ఖలీల్, బోడ చందర్, ఇషాఖ్, షఫీతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆంకాపూర్‌కు ట్రైని ఐఎఏస్‌లు

యువ ఐఎఏస్ లను సన్మానించిన ఎమ్మెల్యే పైడి




ఆర్మూర్, బతుకమ్మ:వారం రోజులపాటు సందర్శించడానికి ట్రైనీ ఐఎఏస్ క్యాడర్ అధికారుల బృందం ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామం చేరుకుంది. దేశంలో ఆధర్శ గ్రామ సంధర్శనకు వచ్చిన ఐదుగురు ట్రైని ఐఎఏస్ లు స్థానిక ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైడి వ్యవసాయ రంగంలో అంకాపూర్ సాధించిన ప్రగతి, గ్రామ పరిపాలనా విధానాలు, అభివృద్ధి నమూనా గురించి క్షుణ్ణంగా తెలియ జేశారు.ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు.పరిపాలనలో నిబద్ధతతో పనిచేయాలని, ప్రభుత్వ పథకాలు ప్రతి పేదవాడికి, చివరి వ్యక్తికి అందేలా చూడాలని, ప్రజలకు సేవ చేయడమే అత్యున్నత ధర్మమని సూచించారు.



కాలభైరవుడిని దర్శించుకున్న దేవాదాయ శాఖ కమిషనర్

రామారెడ్డి, బతుకమ్మ::కామారెడ్డి జిల్లా రామారెడ్డి ఇసన్నపల్లి గ్రామంలో గల శ్రీ కాలభైరవ స్వామి ఆలయాన్ని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు దర్శించుకున్నారు. బుధవారం కమిషనర్ హన్మంతరావు కు ఆలయంలో వేద పండితుల శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కమిషనర్ హనుమంతరావును ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా దేవదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు మాట్లాడుతూ ఇసన్న పల్లి లో కొలువుదీరిన శ్రీ కాలభైరవ స్వామి ఆలయం ఆధ్యాత్మికంగా విశేష ప్రాధాన్యత కలిగిన క్షేత్రమని పేర్కొన్నారు. స్వామివారిని



దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలి రావడం సంతోషకరమన్నారు. ఆలయానికి ఉన్న విశిష్టత, ఆధ్యాత్మిక ప్రాధాన్యతను కాపాడుతూ భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాలని



ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చింతల శంకర్, ఏపో ప్రభు, రామారెడ్డి సర్పంచ్ బండి ప్రవీణ్, ఇసన్నపల్లి సర్పంచ్ దోతి లచ్చయ్య, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

పోక్సోకేసులో ఆరవై ఏళ్ల వ్యక్తికి 22 సంవత్సరాల జైలు శిక్ష

ఇద్దరు బాలికలపైలైంగిక దాడులు చేసిన మృగానికి కఠినకారాగార శిక్ష.

బాధితబాలికలకు ఎనిమిది లక్షల చొప్పున పరిహారానికి న్యాయసేవా సంస్థ కు సిఫార్సు . . .

నిజామాబాద్పోక్సో కోర్టు స్పెషల్ సెషన్స్ జడ్జి దారావత్ దుర్గా ప్రసాద్ తీర్పు

నిజామాబాద్రీగల్, బతుకమ్మ :అభంశుభం తెలియనిపసి పాపాలు వాళ్లు.నిండా ఏడు, ఎనిమిది సంవత్సరాలు నిండిన వారు. పాఠశాలకు వెళ్లడం, ఆటలు ఆడుకోవడంవాళ్లకు తెలుసు.మనుషుల్లో మృగాలు ఉంటాయి అని అసలు తెలువని వయసు. ఆ మగ మృగం చేపలు, గొర్రెలుచూ పిస్తానని, చాక్లెట్ ఇస్తానని ఆశచూపి,నమ్మించి మీద పడి అఘాయిత్యం చేసిన అమ్మానాన్న లకుతెలియజెప్పిన తెలివిలేని అమాయకత్వం వారిది.శరీర భాగంలో నొప్పి వస్తున్నదని అమ్మకుచెప్పడం ఏదోలే అనుకున్న అమ్మ.ఒకనాడు బిడ్డకు స్నానం చేయించేటప్పుడు అమ్మ అక్కడనొప్పిగా ఉంది అనడంతో బిడ్డ భాధను ఒడిసిపట్టిన అమ్మ భర్తను సంప్రదించి మరోసారిబిడ్డను అడిగి తనలాగే పక్కింటి బాలిక కూడా తనలాగే జరిగింద ని తెలపడంతో బాలికలతల్లిదండ్రులు ఎడపల్లి పోలీసులను ఆశ్రయించడంతో వారు నేర విచారణ పూర్తి చేసి అభియోగపత్రాన్ని పోక్సో కోర్టులో సమర్పించారు. లైంగిక వేధింపులు,లైంగిక దాడుల నుండి పిల్లలరక్షణ చట్టం ప్రకారం న్యాయ విచారణ



నిర్వహించిన ప్రత్యేక పోక్సో కోర్టు స్పెషల్సెషన్స్ జడ్జి దారావత్ దుర్గా ప్రసాద్ ఆ మానవ మృగానికి పోక్సో చట్ట ప్రకారం ఇరవైసంవత్సరాలు కఠిన కారాగార శిక్ష, ఇండియన్ పీనల్ కోడ్ ప్రకారం మరో రెండు సంవత్సరాలుకఠిన జైలుశిక్ష విధిస్తూ 93 పేజీల తీర్పు వెలువరించారు.పోక్సో కోర్టుతీర్పు లోని వివరాలు...నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం ఓ గ్రామానికి చెందినముచ్కూర్ నారాయణ సమీప గ్రామం లో తన అత్తగారి ఇంటి దగ్గర భార్యతో ఉంటు వ్యవసాయపనులు చేసుకునేవారు. దుర్మార్గపు ఆలోచనలు కలిగి కలిగి తన ఇంటికి దగ్గర లో 2020 సంవత్సరం జులై 01 న మధ్యాహ్నం ఆటలుఆడుకుంటున్న ఏడు సంవత్సరాల ఒక బాలికను, ఎనిమిది సంవత్సరాల మరొక బాలికను తన పాత ఇంట్లోచేపలు, గొర్రెలు ఉన్నాయి వాటిని చూపిస్తానని ,చాకోలెట్ కూడా ఇస్తానని నమ్మించివారిని ఇంటికి తీసుకువెళ్లి ఎవరులేని సమయంలో బాలికలిద్దరిపై లైంగిక దాడులుచేశాడు.సదరు నేర అభియోగాలు కోర్టు నేర న్యాయ విచారణ లో ముద్దాయి ముచ్కూర్ నారాయణ పైరుజువు అయినట్లు జడ్జి దుర్గా ప్రసాద్ తమ తీర్పులో ధ్రువీకరించారు. పోక్సోచట్టం లోని సెక్షన్ 5 (ఎమ్) ప్రకారం పన్నెండు సంవత్సరాల బాలికలపై లైంగిక దాడులుచేసిన నేరానికి ఇరవై సంవత్సరాలు కఠిన కారాగార శిక్షతో పాటు ఇరవై వేల రూపాయల జరిమానావిధించారు.ఇండియన్ పినల్ కోడ్ లోని సెక్షన్ 506 ప్రకారం నేరపూరిత బెదిరింపులు చేసినందుకుగాను రెండు సంవత్సరాల కఠిన జైలు శిక్షతో పాటు ఐదు వేల రూపాయల జరిమానావిధించారు. జరిమానాలు చెల్లించని యెడల ఆరు నెలల చొప్పున జైలు శిక్ష అనుభవించాలనిజడ్జి తమ తీర్పు లో పేర్కొన్నారు.-ఇద్దరు బాధిత బాలికలకుఎనిమిది లక్షల చొప్పున ఆర్థిక పరిహారానికి సిపార్సు.నిజామాబాద్జిల్లా న్యాయసేవా అధికార సంస్థ తీవ్రమైన లైంగిక దాడులకు గురైన ఇద్దరు బాలికలకుఎనిమిది లక్షల రూపాయల చొప్పున ఆర్థిక పరిహారం అందజేయడానికి తగిన చట్టపరమైన చర్యలుతీసుకోవాలని జడ్జి దుర్గా ప్రసాద్ తన తీర్పులో సిఫార్సు చేశారు. బాలిక లిద్దరు లేతవయసులో లైంగిక దాడులకు గురి కావడం, శరీరక, మానసిక బాధలకు గురైన నేపథ్యంలో వారికి మానసిక, శారీరక ఎదుగుదలకు, విద్య అవసరాలుఅధిగమించడానికి వీలుగా ఆర్థిక పరిహారం అవసరం అని జడ్జి తమ తీర్పు లో వ్రాశారు. వారిజీవితాలను పునర్ నిర్మించుకోవడానికి వీలుగా ఎనిమిది లక్షల రూపాయల చొప్పున పరిహారంఅందజేయడానికి నిజామాబాద్ జిల్లా న్యాయసేవా అధికార సంస్థ వీలైనంత సమయంలో బాధితబాలికలను ఆదుకోవాలని పేర్కొన్నారు.

సాలూర జెడ్పీ హైస్కూల్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనంఅందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. మౌలిక వసతులు, అందుబాటులో ఉన్న సదుపాయాల గురించి అడిగితెలుసుకున్నారు. స్థానికంగా విద్యార్థుల కు పలు ఇబ్బందులు తలెత్తుతున్నాయి, విద్యార్థులసంఖ్య కు అనుగుణంగా తరగతి గదులు లేవని హెచ్.ఎం రాజీ మంజుశ్రీ కలెక్టర్ దృష్టికితేగా, ఐదు అదనపు తరగతి గదుల ను మంజూరు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. పాఠశాల కుప్రహరీ గోడ, ప్లే గ్రౌండ్ ను కూడా మంజూరు చేస్తామని వెల్లడించారు. అయితే వచ్చే విద్యాసంవత్సరంలో విద్యార్థుల సంఖ్య మరింత గణనీయంగా పెరిగే లా అంకితభావంతో కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.

అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు అయితే డైరెక్ట్‌స్పెన్షన్.....

ఉపాధ్యాయులు అందరూ తప్పనిసరిగా సమయపాలనపాటిస్తూ, బోధన విధులకు హాజరు కావాలని అన్నారు. ఎలాంటి అనుమతి లేకుండా విధులకుగైర్హాజరు అయిన వారిని షోకాజ్ నోటీసులు అందించడం వంటివి కాకుండా నేరుగా సస్పెన్షన్చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. అదేవిధంగా విద్యార్థులు సైతం నూటికి నూరు



శాతంమంది క్రమం తప్పకుండా బడికి హాజరయ్యేలా చూడాలన్నారు. ఎక్కువ రోజుల పాటు గైర్హాజర్అయ్యే విద్యార్థిని విద్యార్థులపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, వారు ఎందుకుబడికి రావడం లేదన్నది క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించాలన్నారు. విద్యార్థులకుఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ప్రతివిద్యార్థికి సంబంధించి తప్పనిసరిగా ఆధార్ సీడింగ్ పూర్తి చేయాలన్నారు. ఉన్నతపాఠశాల కు ఆనుకుని ఉన్న ఉర్దూ మీడియం స్కూల్ ను సైతం కలుపుకుని విద్యార్థులకుఅనువైన రీతిలో ప్లే గ్రౌండ్ అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సంబంధితఅధికారులను



ఆదేశించారు.

ఎనిమిదవ తరగతి విద్యార్థులకు గణితం టీచర్ గాకలెక్టర్.....

ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి 8వ తరగతి గదికివెళ్లి విద్యార్థుల తో భేటీ అయ్యారు. గణితం సబ్జెక్టు పై ప్రశ్నలు వేసి, విద్యార్థులసామర్థ్యాన్ని అంచనా వేశారు. చక్కగా సమాధానాలు చెప్పిన విద్యార్థులకు బహుమతులు, చాక్లెట్లుఅందించారు. అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని, చక్కగాచదువుకోవాలని హితవు పలికారు. కలెక్టర్ వెంట ఇంచార్జి డీ.ఈ.ఓ సాయాగౌడ్, తహసీల్దార్ఎం.ఏ.నవాజ్ తదితరులు ఉన్నారు

తక్కువ ధరకు బంగారం అంటు మోసాలకు పాల్పడే కర్ణాటక కేడిల ముఠా అరెస్ట్

ఆపరేషన్ కవచ్ లో ఐదుగురు అంతరాష్ట్ర ముఠా సబ్యుల అరెస్ట్

క్రెటా కారు..25 రిజిస్టర్లు నకిలీ బంగారు బిస్కెట్లు 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం





కామారెడ్డి , బతుకమ్మ:లాడ్జీలలో బస చేసిన వివరాలు వారికే తెలియజేయడం..వారికి పరిచయస్తులుగా నమ్మకం కలిగించడం.కర్ణాటక రాష్ట్రంలో తక్కువ ధరకు బంగారం లభిస్తుందని చెప్పి మొదట అసలు బంగారాన్ని శాంపిల్ గా చూపించడం. అనంతరం కిలోల కొద్దీ బంగారం కొనుగోలు చేయాలని నమ్మించి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసి మోసం చేయడం నేర ప్రవృత్తిగా ఎంచుకున్న అంతర్ రాష్ట్ర ముఠా అటను కామారెడ్డి పోలిసులు కట్టించారు. తక్కువ ధరకు బంగారం లభిస్తుందని తెలియ చేప్పి మోసం చేయాలంటే లాడ్జీలలో, ఓ యో రూంలలో రిజిస్టర్ లను చోరీ చేస్తు కర్ణాటకకు చెందిన ఐదుగురు కేడిలను కామారెడ్డిలో నిత్యం నిర్వహించే ఆపరేషన్ కవచ్ లో భాగంగా పట్టుకున్నట్లు కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఎస్పీ విలేఖరులతో మాట్లాడుతూ...ఈ నెల 21న అర్ధరాత్రి సమయంలో కామారెడ్డి పట్టణంలోని అక్షయ గ్రాండ్ లాడ్జికి 5 గురు వ్యక్తులు వచ్చి రూమ్ కావాలని మాట్లాడిస్తూ డ్యూటీ లో ఉన్న మేనేజర్ను బెదిరించి లాడ్జికి సంబంధించిన రిజిస్టర్లు ,రూ. 10,000 దొంగిలించారని పిర్యాదు రాగా కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించినట్లు తెలిపారు కామారెడ్డి డీఎస్పీ ఎస్. మధుసూదన్ పర్యవేక్షణలో కామారెడ్డి టౌన్ ఎస్హెచ్ఓ నరహరి ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బృందాలు దర్యాప్తు చేపట్టాయి. సీసీ టీవి,ఫుటేజ్ ,పోలీసులు ఇతర సాంకేతిక సమాచారం ఆదారంగా నేరస్తులను పట్టుకునేందుకు గాలింపు చర్యలు చెపట్టిన సమయంలో 24 న రాత్రి కామారెడ్డి పట్టణ కేంద్రం ఎంట్రెన్స్ లోని ఆపరేషన్ కవచ్ చెపట్టారు. అనుమనస్పదముగా ఉన్న వాహనంను ఆపి అందులోని వ్యక్తుల వివరాలు అడుగగా పొంతన లేని సమాధానాలు చెప్పడముతో అనుమానముతో వారిని,వారి వాహనంను క్షుణ్ణంగా తనికి చేసి విచారించగ కర్ణాటక రాష్ట్రం విజయ నగర జిల్లా హోస్పేట కు చెంది మాచిఅల్లీ మారుతి అతని సహచరులు చక్రీ పరుశ రాం,అభిషేక్ కవ్వాడి,వెంకటేష్ సత్వాడి,సాటపాడి సంతోష్ అని గుర్తించారు. వారు ఐదుగురు (5) సభ్యులు కలిసి ఒక ముఠాగా ఏర్పడ్డారు. సులభంగా ఎక్కువ మొత్తంలో డబ్బు సంపాదించాలనే దానికి గాను వివిధ ప్రాంతాల్లోని లాడ్జీలు,హోటళ్లకు వెళ్లి రూములు కావాలని అడిగి,అక్కడి మేనేజర్లను బెదిరించి,లాడ్జీలలో బస చేసే వ్యక్తుల పేర్లు,చిరునామాలు,ఫోన్ నంబర్లు తదితర వివరాలు కల్గిన రిజిస్టర్లను బలవంతంగా దొంగిలించి ఆ రిజిస్టర్లలోని ఫోన్ నంబర్లకు కాల్ చేసి,సదరు వ్యక్తులు గతంలో ఆయా లాడ్జీలలో బస చేసిన తేదీలు,సమయాలు,ఆధార్ కార్డు వివరాలు తదితర సమాచారాన్ని తెలియజేస్తూ,వారికి పరిచయస్తులుగా నమ్మకం కలిగించి,కర్ణాటక రాష్ట్రంలో తక్కువ ధరకు బంగారం లభిస్తుందని చెప్పి మొదట అసలు బంగారాన్ని శాంపిల్ గా చూపించి,అనంతరం కిలోల కొద్దీ బంగారం కొనుగోలు చేయాలని నమ్మించి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసి మోసం చేయడం నేర ప్రవృత్తిగా పనిచేస్తున్నారు. ఈ పథకంలో భాగంగా నిందితులు కర్ణాటక రాష్ట్రం నాగరాజు అనే వ్యక్తి వద్దనుండి టూర్ కి వెళ్తున్నామని చెప్పి అద్దెకు తీసుకున్న కారులో తెలంగాణ రాష్ట్రంలోని జోగులాంబ గద్వాల జిల్లాలోని హోటల్ గీత లాడ్జి,జడ్చర్లలోని అతిథి డీలక్స్ లాడ్జి,హోటల్ సితార లాడ్జి,షాద్ నగర్ లోని శ్రీ బాలాజీ లాడ్జి,కొత్తూరులోని ఓయోరెసిడెన్సీ లాడ్జి,హైదరాబాద్ చందానగర్లోని ఎస్.ఎస్.ఆర్. లగ్జరీ లాడ్జి,శ్రీ సుప్రజా లాడ్జి,సంగారెడ్డిలోని శ్రీ సాయికృష్ణ లాడ్జి,మెదక్ జిల్లా నర్సాపూర్లోని శ్రీ రాఘవేంద్ర గ్రాండ్ హోటల్ తదితర ప్రాంతాల్లోని లాడ్జీల మేనేజర్లను బెదిరించి రిజిస్టర్లను బలవంతంగా దొంగిలించినారు. ఇదే క్రమంలో కామారెడ్డి పట్టణంలోని అక్షయ గ్రాండ్ లాడ్జికి వెళ్లి మేనేజర్ను బెదిరించి రూ. 10,000, లాడ్జికి సంబంధించిన రిజిస్టర్లను దొంగిలిచారు. మేనేజర్ వారిని అడ్డుకొని ప్రయత్నం చేయగా అక్కడే ఉన్న స్ట్రాంగ్ డ్రైవర్ చూపించి ,కారుక్రింద పడేసి చంపుతామని బెదిరించి అక్కడి నుండి పరారయ్యారు. దొంగిలించిన రూ. 10,000/- నగదును అందరూ సమానంగా పంచుకున్నారు అని దర్యాప్తులో తేలింది. ఐదుగురిని అరెస్ట్ చేసి వారివద్ద నుంచి రూ. 8,500, నేరానికి ఉపయోగించిన క్రెటా కారు , 25 రిజిస్టర్లు,నకిలీ బంగారు బిస్కెట్లు (10 తులాలు,2 తులాలు,1 తులం , అర తులం బరువుగల ఒక్కొక్క బిస్కెట్ లు, నిందితులు నేరానికి ఉపయోగించిన 5 మొబైల్ ఫోన్లు సీజ్ చేసినట్లు తెలిపారు.ఆపరేషన్ కవచ్ నందు చాకచక్యముగా వ్యవహరించి కర్ణాటక రాష్ట్రానికి చెందిన 5 గురు ముఠా సబ్యులను పట్టుకున్న దర్యాప్తు అధికారి , ఎఆర్ ఎస్ ఐ సాయిలు, సిబ్బంది భాను,రాహుల్,శుండాల సింగ్,పీర్య కానిస్టేబుల్ మల్లేష్ హోమ్ గార్డ్ లను అభినందించి,నగదు రివార్డ్ లను అందజేసినట్లు ఎస్పీ తెలిపారు.

పండిట్ విష్ణు నారాయణ్ భాత్ఖండే స్మరణార్థం కళార్చన

ఇందూర్, బతుకమ్మ:
తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలోని శ్రీ జ్ఞాన సరస్వతి ప్రభుత్వ సంగీత ,నృత్య పాఠశాల లో పండిట్ విష్ణు నారాయణ్ భాత్ఖండే స్మరణార్థం కళార్చన నిర్వహించారు. బుధవారం నెలవారీ సాంస్కృతిక కార్యక్రమమైన కళార్చనను కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హిందుస్తానీ శాస్త్రీయ సంగీతం,కర్ణాటక శాస్త్రీయ సంగీతం,కూచిపూడి నృత్యం,తబలా వాద్యం,పేరిణి నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సంగీత,నృత్య విద్యార్థులు తమ ప్రతిభను చాటుతూ వివిధ కళారూపాలను ప్రదర్శించారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో కళల పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు వారి ప్రతిభను





వెలికితీయడానికి ఎంతగానో దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ లావణ్య లత అధ్యక్షత వహించగా తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. అనుగు నరసింహారెడ్డి మార్గదర్శకత్వంలో కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అనిత,స్వప్న రాణి,సంతోష్,యోగేష్,దేవులపల్లి ప్రశాంత్,విష్ణునాథ్, కార్యాలయ సిబ్బంది భరతానంద,పద్మావతి పాల్గొన్నారు. విద్యార్థులు,కళాభిమానులు హజరయ్యారు

స్వధార్ హోమ్‌లో ఘనంగా వివాహ వేడుక

ఇందూర్, బతుకమ్మ:నిజామాబాద్‌లోని శక్తి సదన్ స్వధార్ హోమ్‌లో నివసిస్తున్న ఒక అమ్మాయికి రిడో ఎన్ జిఓ వారి పూర్తి సహకారంతో ఘనంగా వివాహం జరిపించారు. బుధవారం జరిగిన ఈ వివాహ వేడుకలకు జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి (ఎప్ ఎ సి)సౌందర్య, అర్బన్ సిడిపిఓ విజయలక్ష్మి ,స్వధార్ హోమ్ సబ్ కమిటీ సభ్యులు , సీనియర్ అడ్వకేట్ ఏ. మురళీధర్ రావు, సూపర్‌వైజర్లు స్వధార్ హోమ్ సిబ్బంది పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. రూరల్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్ డేవలప్ మెంట్ అర్గనైజేషన్ స్వచ్ఛంధ సంస్థ అందించిన సహాయ సహకారాలతో ఈ వివాహ వేడుకను విజయవంతంగా నిర్వహించారు.





ఇందిరమ్మ బీమా పథకాన్ని ప్రారంభించిన సర్పంచ్

ఏర్గట్ల, బతుకమ్మ:తడపాకల్ గ్రామంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని గ్రామ సర్పంచ్ జె. స్వప్న అనిల్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పథకానికి సంబంధించిన వివరాలను గ్రామ ప్రజలకు వివరించారు.పేద,మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు, కుటుంబ పెద్దను కోల్పోయిన సందర్భంలో ఆ కుటుంబానికి అండగా నిలిచేలా ప్రజా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.ప్రతి కుటుంబానికి భరోసా కల్పించేలా ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ప్రజల సంక్షేమం,పేద కుటుంబాల భవిష్యత్తు భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న ఇటువంటి పథకాలు ఎంతో ఉపయోగకరమని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా తడపాకల్ గ్రామ పంచాయతీ తరఫున కృషి చేస్తామని సర్పంచ్ స్వప్న అనిల్ కుమార్ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ లోలపు రాజు, పంచాయితీ కార్యదర్శి రాకేష్, కారోబార్ హనుమాండ్లు, గ్రామపంచాయతీ వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



జాతీయ స్థాయి వుషూలో

ఇందూరు పేరు నిలబెట్టాలి

అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : రాష్ట్రస్థాయి వూషూ క్రీడలో రాణించిన క్రీడాకారులు జాతీయ స్థాయిలో పథకాలు గెలుపొంది ఇందూరు పేరును నిలబెట్టాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం క్రీడాకారులు ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందూరులో క్రీడాకారులకు సరైన సౌకర్యాలు లేకున్నా జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన వారు ఎందరో ఉన్నారని గుర్తు చేశారు. ప్రధానంగా క్రీడా మైదానాల కోసం తాను అనేకసార్లు ప్రభుత్వానికి వినతులు అందించాలన్నారు. ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడాంశంలో శిక్షణ పొందాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఖేలో ఇండియా, అస్మిత క్రీడలను నిర్వహిస్తూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. క్రీడా కోటాలో అనేక ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని పేర్కొన్నారు. అనంతరం రాష్ట్రస్థాయి అండర్ 14 బాలుర విభాగంలో బంగారు పతకం సాధించిన శ్రీకర్, షేక్ మోవియా, కాంస్య పతకం సాధించిన షేక్ షకిఫ్, అనిరుద్, రజత పతకాలు సాధించిన అమోఘ్, సంకల్ప్, సాయి కీర్తన్, వర్షిత్ లను సన్మానించారు. కార్యక్రమం లో కోచ్ లు అబ్దుల్ ఒమర్, ఎండి ఇర్షాద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ బీమా నమోదు ప్రక్రియను పరిశీలించిన సర్పంచ్...



రుద్రూర్, బతుకమ్మ : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ బీమా ఆన్లైన్ నమోదు ప్రక్రియ రుద్రూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో వేగంగా జరుగుతున్నాయి. ఇందిరమ్మ కుటుంబ బీమా ఆన్లైన్ నమోదు ప్రక్రియను బుధవారం స్థానిక సర్పంచ్ ఇందూరి సునీత చంద్రశేఖర్ పరిశీలించారు. వచ్చే గ్రామ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.

తడపాకల్‌లో పింఛన్ లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేత

సర్పంచ్ జింక స్వప్న అనిల్ కుమార్



ఏర్గట్ల,బతుకమ్మ: తడపాకల్ గ్రామంలో నూతనంగా మంజూరైన పింఛన్లకు సంబంధించిన మంజూరు పత్రాలను గ్రామ సర్పంచ్ జింక స్వప్న అనిల్ కుమార్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు.పేదలు,వృద్ధులు, దివ్యాంగులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ కి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని,గ్రామంలో ఏ ఒక్క అర్హుడూ ప్రభుత్వ పథకాలకు దూరం కాకుండా కృషి చేస్తామని సర్పంచ్ జి. స్వప్న అనిల్ కుమార్ స్పష్టం చేశారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా గ్రామ అభివృద్ధికి నిరంతరం కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో తడపకల్ ఉప సర్పంచ్ లోలపు రాజు,కార్యదర్శి రాకేష్,కారోబార్ హనుమాండ్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తాళ్ల రాంపూర్‌లో ఇందిరమ్మ బీమా పథకం ప్రారంభం

గ్రామ ఇంచార్జ్ సర్పంచ్ చాట్ల జనార్ధన్



ఏర్గట్ల, బతుకమ్మ: తాళ్ల రాంపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని గ్రామ ఇంచార్జ్ సర్పంచ్ చాట్ల జనార్ధన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పథకానికి సంబంధించిన వివరాలను గ్రామ ప్రజలకు వివరించారు.పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు, కుటుంబంలోని పెద్ద కోల్పోయినచో ఆ కుటుంబానికి అండగా నిలిచేలా ప్రజా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.ప్రతి కుటుంబానికి భరోసా కల్పించేలా ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి తాళ్ల రాంపూర్ గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని అన్నారు. ప్రజల సంక్షేమం,పేద కుటుంబాల భవిష్యత్తుకు భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న ఇటువంటి పథకాలు ఎంతో ఉపయోగకరమని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా తాళ్లరంపూర్, గ్రామ పంచాయతీ, పాలకవర్గం తరఫున కృషి చేస్తామని ఇంచార్జ్ సర్పంచ్ చాట్ల జనార్ధన్ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో తాళ్ల రాంపూర్ ఇంచార్జ్ సర్పంచ్ చాట్ల జనార్ధన్,ఏర్గట్ల మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సోమ దేవా రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ డెలికేట్ ఆడెం గంగ ప్రసాద్,పంచాయితీ కార్యదర్శి ప్రశాంత్,గ్రామపంచాయతీ వార్డ్ సభ్యులు, కారోబార్ సాయిరాం,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2026 ప్రచార పోస్టర్ల ఆవిష్కరణ

కామారెడ్డి, బతుకమ్మ:విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి జిల్లా యువజన క్రీడల అధికారి రంగ వెంకటేశ్వర్ గౌడ్ పిలుపు నిచ్చారు.కామారెడ్డి పట్టణంలోని ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహించిన 12వ తెలంగాణ రాష్ట్ర సబ్‌జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ సెలక్షన్స్ సందర్భంగా ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రచార పోస్టర్లను జిల్లా యువజన క్రీడల అధికారి రంగ వెంకటేశ్వర్ గౌడ్, యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ నోడల్ అధికారి పి. వెంకట్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన ,క్రీడల అధికారి రంగ వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 29 క్రీడా విభాగాల్లో నిర్వహించనున్న జాతీయ స్థాయి ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 క్రీడా పోటీలు యువ



క్రీడాకారులకు తమ ప్రతిభను జాతీయ స్థాయిలో చాటుకునేందుకు గొప్ప అవకాశమని తెలిపారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లాలోని విద్యార్థినీ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, చదువుతో పాటు క్రీడలపై కూడా ప్రత్యేక ఆసక్తి కనబరచాలని ఆయన సూచించారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌ను స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో నిరంతరం సాధన చేస్తూ, రాబోయే పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా కీర్తి ప్రతిష్ఠలను రాష్ట్ర, జాతీయ స్థాయిలో నిలబెట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ నోడల్ అధికారి పి. వెంకట్, అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జైపాల్ రెడ్డి, కార్యదర్శి డాక్టర్ కె.పి. అనిల్, కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు బాణాల భాస్కర్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ హనుమంత్ రెడ్డి, మోహన్ రెడ్డి, ధర్మేంద్ర, విజయలక్ష్మి, లక్ష్మణ్ రాథోడ్, సంధ్య, గౌమతి, వ్యాయామ ఉపాధ్యాయులు, యువతీ యువకులు, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం...



రుద్రూర్, బతుకమ్మ : రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకాన్ని రుద్రూర్ మండలం అంబం (ఆర్) గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం గ్రామ సర్పంచ్ కుర్లెపు గంగాధర్, ఉపసర్పంచ్ రేపల్లి సాయి ప్రసాద్ లు ముఖ్య అతిథులుగా హాజరై పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కుర్లెపు గంగాధర్ మాట్లాడుతూ..కుటుంబాన్ని పోషించే వ్యక్తి అకాల మరణం చెందితే ఆ కుటుంబం రోడ్డున పడకుండా, ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు రూ. 5 లక్షల జీవిత బీమా భరోసా కల్పించడం గొప్ప విషయమన్నారు. 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయసు ఉన్న సంపాదించే వ్యక్తికి ఈ బీమా వర్తిస్తుందని, బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. కుల, మత, ఆదాయ పరిమితులతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి కుటుంబానికీ ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇంటర్ విద్యార్థి మృతి

ఇందల్వాయి నవంబర్ 25 బతుకమ్మ :ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామ భరతమాత విగ్రహం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ధర్పల్లి మండలంలోని సీతాయి పేట్ గ్రామానికి చెందిన శ్రీ వర్ధన్ (17) అనే యువకుడు తన ద్విచక్ర వాహనాన్ని అజాగ్రత్తగా అతివేగంగా నడుపుతూ వచ్చి బైకు అదుపు తప్పడంతో ద్విచక్ర వాహనం పై నుండి పడి అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో స్థానికులు గమనించి 108 అంబులెన్స్ లో జిల్లా కేంద్ర ఆసుపత్రికి తీరలించగా చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం మృతి చెందినట్లు ఇందల్వాయి ఎస్సై సుమలత తెలిపారు, మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఆమె వివరించారు, ఈ మేరకు మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం కార్యక్రమాన్ని పూర్తి చేశారు, మృతుడు అజాగ్రత్తగా అతివేగంగా ద్విచక్ర వాహనాన్ని నడపడం వల్లే ప్రమాదం జరిగిందని ఎస్ఐ భూక్య సుమలత వివరించారు, మృతుడు శ్రీ వర్ధన్ జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడని గ్రామస్తులు తెలిపారు, మృతుడి వయసు 17 సంవత్సరాలు మాత్రమే ఉంటుందన్నారు, ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సుమలత తెలిపారు





ఘనంగా కార్తీక మాస పూర్ణాహుతి, అన్నదానం..

రుద్రూర్, బతుకమ్మ : కార్తీక మాసం ముగింపు సందర్భంగా రుద్రూర్ గ్రామంలోని శ్రీ విరలేశ్వర స్వామి ఆలయంలో బుధవారం కార్తీక మాస పూర్ణాహుతి కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.నెల రోజుల పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో కొనసాగిన కార్తీక మాస దీక్షలు, పూజలు, అభిషేకాలు పూర్ణాహుతితో ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, నిర్వహించి స్వామివారికి మహా నైవేద్యం సమర్పించారు. అనంతరం ఆలయం వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు చిదుర వీరేశం కమిటీ సభ్యులు కరికే అశోక్, కౌలాస్ గంగాధర్, మోత్కూరు లలెందర్ గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు



ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించిన సర్పంచ్.

ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి

ఇందల్వాయి ,బతుకమ్మ:రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకాన్ని ఇందల్వాయి మండలం ఇందల్వాయి గ్రామంలో సర్పంచ్ లో కానీ గంగమని గంగారం ఆధ్వర్యంలో బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రారంభించారు, ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ తో పాటు సింగిల్ విండో చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ ఆనంద్ ల ఆధ్వర్యంలో ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని ప్రారంభించగా, ముఖ్య అతిథులుగా హాజరై పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ లోకాని గంగమని గంగారం మాట్లాడుతూ..కుటుంబాన్ని పోషించే వ్యక్తి అకాల మరణం చెందితే ఆ కుటుంబం రోడ్డున పడకుండా, ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు రూ. 5 లక్షల జీవిత బీమా భరోసా కల్పించడం గొప్ప విషయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని అమలు చేస్తున్నారని ఆమె ఈ సందర్భంగా కొనియాడారు, ప్రతి ఒక్కరు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం సద్వినియోగం చేసుకోమన్నారు,18 నుంచి 59 ఏళ్ల మధ్య వయసు ఉన్న సంపాదించే వ్యక్తికి ఈ బీమా వర్తిస్తుందని, బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. కుల, మత, ఆదాయ పరిమితులతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి కుటుంబానికీ ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రవి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇర్ల సాయందర్, తోట రాజన్న, నవీన్ గౌడ్, పూజ్యం రవికుమార్, పంచాయతీ కార్యదర్శి భరత్, కరోబార్ పోచయ్య తదితరులు పాల్గొన్నారు

ఇందిరమ్మ భీమా పథకం ప్రక్రియను పరిశీలించిన ఏంపీడీఓ

భీమ్ గల్, బతుకమ్మ మండలం బాబా నగర్, బాబా పూర్ గ్రామాల్లో నిర్వహిస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు ప్రక్రియను ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ భీమ్ గల్ మండలంలోని అన్నీ గ్రామాల్లో దరఖాస్తుల నమోదు, ఎన్రోల్మెంట్ ప్రక్రియను చేపట్టడం జరిగిందన్నారు. దరఖాస్తుదారులు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ప్రక్రియకు వచ్చేటప్పుడు వారి యొక్క రేషన్ కార్డు, ఆధార్ కార్డుల జిరాక్స్ తో పాటు వివరణతో ఎవరికైతే బీమా పొందాలనుకునే వ్యక్తి వివరాలను వ్యక్తిగతంగా నమోదు చేయాలని, దాంతో పాటు నామిని సంబంధించిన వివరాలు కూడా అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచు లు, ఉప సర్పంచ్ లు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు





కాకయ్య దేవాలయ భూములపై జాయింట్ ఇన్‌స్పెక్షన్

...మూడు శాఖల అధికారులతో క్షేత్రస్థాయి విచారణ

-- శుక్రవారం తుది నివేదిక

సందిపేట్, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లా సందిపేట్ మండలం తల్వేద గ్రామంలోని శ్రీ కాకయ్య దేవాలయ భూములపై ఆక్రమణల ఆరోపణలకు సంబంధించి బుధవారం మూడు శాఖల అధికారులతో జాయింట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించారు. దేవాలయ భూముల వాస్తవ పరిస్థితిని పరిశీలించి, ఆక్రమణల ఆరోపణలపై విచారణ చేపట్టారు.ఈ తనిఖీలో ట్రైనీ ఐఏఎస్ అధికారి సురేష్ పామూరి, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞ మాల్వియా, నిజామాబాద్ ఎండోమెంట్ శాఖ అధికారులు, నందిపేట్ మండల పంచాయతీరాజ్ శాఖకు చెందిన డీఎల్పీఓ అధికారులు పాల్గొన్నారు.తల్వేద గ్రామంలోని కాకయ్య దేవాలయ భూములపై గత కొంతకాలంగా ఆక్రమణల ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఈ జాయింట్ ఇన్‌స్పెక్షన్ ప్రాధాన్యత సంతరించుకుంది. దేవాలయ భూముల సరిహద్దులు, క్షేత్రస్థాయి పరిస్థితులు, సంబంధిత రికార్డులను పరిశీలిస్తూ అధికారులు విచారణ నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రైనీ ఐఏఎస్ అధికారి సురేష్ పామూరి మాట్లాడుతూ, దేవాలయ భూములపై నిర్వహించిన విచారణకు సంబంధించిన తుది నివేదికను శుక్రవారం వెలువరిస్తామని తెలిపినట్లు సమాచారం.

ఫ్లడ్లైట్లుగా కొనసాగుతున్న పోరాటం

శ్రీ కాకయ్య దేవాలయ భూముల పరిరక్షణ కోసం తల్వేద గ్రామస్తులు, హరిజన కాలనీవాసులు గత పది సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. ఈ పోరాటానికి బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు, కార్యవర్గ సభ్యులు సహాయ సహకారాలు అందిస్తూ అండగా నిలుస్తున్నారని



పేర్కొన్నారు.దేవాలయ భూములపై జరుగుతున్న విచారణ పారదర్శకంగా సాగాలని, ఆక్రమణలు జరిగినట్లు నిర్ధారణ అయితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

తుది నివేదికపై ఉత్కంఠ

మూడు శాఖల అధికారులతో నిర్వహించిన జాయింట్ ఇన్‌స్పెక్షన్ అనంతరం శుక్రవారం వెలువడనున్న తుది నివేదికపై గ్రామస్తులు, హరిజన కాలనీవాసులు, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.దేవాలయ భూముల పరిరక్షణకు సంబంధించి అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు? ఆక్రమణల ఆరోపణలపై నివేదికలో ఎలాంటి అంశాలు వెల్లడవుతాయి? అన్నది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.దేవాలయ భూములకు న్యాయం జరిగేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, పోరాట నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

నూతన ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన ఆదినారాయణ రెడ్డి...



రుద్రూర్, బతుకమ్మ : రుద్రూర్ మండల నూతన విద్యాశాఖ అధికారిగా ఆదినారాయణ రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఆ బాధ్యతలు నిర్వహించిన పద్మావతి, రామ్ సింగ్ నుండి ఆయన బాధ్యతలను స్వీకరించారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ.. మండలంలోని ఉపాధ్యాయులందరూ ప్రభుత్వ, ఉన్నతాధికారుల సూచనలను పాటిస్తూ ఐక్యతతో పనిచేయాలని కోరారు. తాను ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉంటానని తెలియజేశారు. అనంతరం ఎంఈఓను మండల ఉపాధ్యాయులు శాలువ పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ మీడియం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అసదుద్దీన్, జెడ్పిహెచ్ఎస్ బాయ్స్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సుజాత, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రాఘవేంద్ర, పి.ఆర్.టి.యు రుద్రూర్ మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ దస్తగీర్, రాష్ట్ర పి.ఆర్.టి.యు అసోసియేట్ అధ్యక్షులు రబ్బాని, మండల కార్యవర్గ సభ్యులు, పి.ఈ.టిలు, సి.ఆర్.పిలు అంబర్ సింగ్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి.

నియోజకవర్గ యువజన కాంగ్రెస్ సమీక్షా సమావేశం

బాల్కొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు సేపూర్ చరణ్ గౌడ్

భీమ్‌గల్, బతుకమ్మ :రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బాల్కొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు సేపూర్ చరణ్ గౌడ్ పిలుపునిచ్చారు.బుధవారం మోర్తాడ్



మండల కేంద్రంలోని ప్రజానీలయంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ సమీక్షా సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, అసెంబ్లీ కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమీక్ష లో యువజన కాంగ్రెస్ సంస్థాగత బలోపేతం, పార్టీ కార్యక్రమాల నిర్వహణ, యువతను పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలోకి ఆకర్షించడం, వంటి అంశాలపై చర్చించినట్లు ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో యువజన కాంగ్రెస్ మరింత చురుగ్గా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో అన్ని మండలాల అధ్యక్షులు, అసెంబ్లీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేసిన కాంగ్రెస్ నాయకులు



ఏర్గట్ల,బతుకమ్మ;బట్టాపూర్ గ్రామం లో రెండో విడత లో వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల కు బుధవారం రోజున భూమి పూజ కార్యక్రమాన్ని బట్టపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు.ఇట్టి సందర్భంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మాట్లాడుతూమాకు సొంతింటి కలను నెరవేర్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ కి,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో బట్టపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలే శ్రీనివాస్,ఏర్గట్ల మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గోలి క్రైలాస్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సయ్యద్ రఫీ, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బాలే శ్రీనివాస్, మండల పార్టీ నాయకులు భూషణ వేణి నరేందర్ యాదవ్,కాటిపల్లి గంగాధర్, గ్రామపంచాయతీ కార్యదర్శి వనిత, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ బీమా పై అవగాహన కార్యక్రమం

వేల్పూర్, బతుకమ్మ :మండలంలోని ఆక్కూర్ గ్రామ పంచాయతీలో బుధవారం ఇందిరమ్మ బీమా పథకంపై ప్రజలకు అవగాహన కార్యక్రమంను నిర్వహించి కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ బీమా పథకంపై గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రజల కు అవగాహన కల్పిస్తూ ఇందిరమ్మ బీమా పథకం యొక్క లక్ష్యాలు, ప్రయోజనాలు, అర్హతలు, పథకానికి సంబంధించిన వివరాలను ప్రజలకు వివరించి, ప్రతి ఒక్కరూ ఈ పథకంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జిన్నా జనార్దన్, ఉపసర్పంచ్ సురేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మహేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.ఇందిరమ్మ బీమా పథకంపై అవగాహన కార్యక్రమం. ఇందిరమ్మ బీమా పథకంపై ప్రజలకు అవగాహన కల్పించిన అక్కూర్ గ్రామపంచాయతీ పాలకవర్గంఅక్కూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ బీమా పథకంపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సంద ర్భంగా ఇందిరమ్మ బీమా పథకం యొక్క లక్ష్యాలు, ప్రయోజనాలు, అర్హతలు మరియు పథకానికి సంబంధించిన వివరాలను ప్రజలకు వివరించి, ప్రతి ఒక్కరూ ఈ పథకంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్



జిన్నా జనార్దన్, ఉపసర్పంచ్ సురేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మహేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వ్యాయామం చేయకముందు, చేసిన తరువాత ఎలాంటి ఆహారాలను తీసుకోవాలి..?

వెబ్ డెస్క్, బతుకమ్మ:వ్యాయామం చేసిన తర్వాత శరీరానికి అవసరమైన పోషకాలను అందించడంపై చాలామంది దృష్టి పెడుతుంటారు. అయితే వ్యాయామానికి ముందు తీసుకునే ఆహారం కూడా అంతే ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. సరైన ఆహారం తీసుకోవడం వల్ల కండరాలకు అవసరమైన శక్తి అందడంతోపాటు త్వరగా అలసిపోకుండా వ్యాయామం చేయవచ్చని, అలాగే వ్యాయామానికి ముందు తీసుకునే ఆహారం కూడా అంతే ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా వ్యాయామానికి ముందు కార్బొహైడ్రేట్లు తీసుకోవడం మంచిది. ఇవి శరీరానికి త్వరగా శక్తిని అందించే ప్రధాన వనరు. అయితే ఎలాంటి వ్యాయామం చేస్తున్నారు, ఎంతసేపు చేస్తున్నారు, ఏ సమయంలో చేస్తున్నారు అనే అంశాలను బట్టి తీసుకోవాల్సిన ఆహారం మారుతుంది.

బ్లాక్ కాఫీ తాగితే ఎంతో మేలు..


వ్యాయామానికి ముందు బ్లాక్ కాఫీ లేదా కెఫీన్ తీసుకోవడం వల్ల ఏకాగ్రత పెరగడంతోపాటు అలసట తగ్గి, శారీరక సామర్థ్యం మెరుగుపడుతుంది. మెదడులో అలసట సంకేతాలను అడ్డుకోవడం ద్వారా వ్యాయామంపై దృష్టి పెట్టేందుకు సహాయపడుతుంది. ముఖ్యంగా ఉదయం వ్యాయామం చేసేవారికి ఇది ఉపయోగకరంగా ఉంటుంది. అయితే వ్యాయామానికి 30 నుంచి 60 నిమిషాల ముందు కాఫీ తీసుకోవడం మంచిది. ఇక కండరాల బలాన్ని పెంచుకోవడం, కండరాల పెరుగుదల లక్ష్యంగా వ్యాయామం చేసేవారికి ప్రోటీన్ అధికంగా ఉండే అల్పాహారం ఉపయోగపడుతుంది. ప్రోటీన్‌లోని అమైనో ఆమ్లాలు కండరాల విచ్ఛిన్నతను తగ్గించి, వాటి మరమ్మత్తు ప్రక్రియకు తోడ్పడతాయి. ముఖ్యంగా మూడు గంటలకు పైగా ఆహారం తీసుకోని వారు వ్యాయామానికి ముందు ప్రోటీన్ తీసుకోవడంపై దృష్టి పెట్టాలి.

గంటకు పైగా వ్యాయామం చేస్తే..

గంటకు పైగా వ్యాయామం చేసేవారు లేదా అధిక తీవ్రతతో శిక్షణ పొందేవారు కార్బొహైడ్రేట్లకు ప్రాధాన్యం ఇవ్వాలి. అరటిపండు, ఓట్స్, సంపూర్ణ ధాన్యాలతో తయారైన బ్రెడ్ వంటి ఆహారాలు శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తాయి. ముఖ్యంగా 45 నుంచి 60 నిమిషాలకు మించి చేసే బరువుల వ్యాయామం, కార్డియో, అధిక తీవ్రత కలిగిన శిక్షణలో ఇవి ఉపయోగపడతాయి. అయితే వ్యాయామానికి ముందు ఏమీ తినకుండా ఉండడం సాధారణంగా మంచిది కాదు. దీనివల్ల త్వరగా అలసిపోవడం, వ్యాయామ సామర్థ్యం తగ్గడం జరుగుతుంది. అయినప్పటికీ ఉపవాస స్థితిలో వ్యాయామం చేయడానికి అలవాటు పడినవారు కొందరు ఇబ్బంది లేకుండా చేయవచ్చు. 45 నిమిషాల లోపు చేసే తక్కువ తీవ్రత కలిగిన కార్డియో వ్యాయామాలకు లేదా తిన్న వెంటనే కడుపులో అసౌకర్యం కలిగేవారికి ఇది అనుకూలంగా ఉంటుంది.

వ్యాయామం తరువాత ఏం తినాలి..?

వ్యాయామానికి ముందు కార్బొహైడ్రేట్లు, అవసరాన్ని బట్టి ప్రోటీన్ తీసుకోవడం శక్తి, వ్యాయామ సామర్థ్యం, కండరాల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కాఫీ ఏకాగ్రత, శారీరక సామర్థ్యాన్ని పెంచడంలో సహాయపడినా, అది సమతుల్య ఆహారానికి ప్రత్యామ్నాయం కాదు. సులభంగా జీర్ణమయ్యే కార్బొహైడ్రేట్లను ప్రధానంగా తీసుకుని, అదనపు



ఉత్సాహం కోసం వ్యాయామానికి 30 నుంచి 60 నిమిషాల ముందు కాఫీ తీసుకోవచ్చు. వ్యాయామానికి ముందు కార్బొహైడ్రేట్లకు ప్రాధాన్యం ఇవ్వాలి. కండరాల పునరుద్ధరణ కోసం వ్యాయామం తర్వాత ప్రోటీన్ తీసుకోవడంపై దృష్టి పెట్టాలని నిపుణులు చెబుతున్నారు